సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం । 17 । మార్చి । 2024



సోమశిలలో 12.47 టీఎంసీలు
సోమశిల: సోమశిల జలాశయంలో శనివారం సాయంత్రానికి 12.47 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయం నుంచి వివిధ కాలువలకు 2550 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు
24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.67,540
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ.6,065
మూడు శాతం జీఎస్టీతో	రూ.6,247
సవర (8 గ్రాములు)	రూ.49,976

వాతావరణం
గరిష్టం/కనిష్టం 35.0 /25.4

గాలిలో తేమ 71 శాతంగా శనివారం నమోదైంది. ఎండ తీవ్రత ఆదివారం కొంత మేర పెరిగే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్	సహర్
ఆదివారం	సోమవారం
6:25	4:59

న్యూస్‌రీల్

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): అమరజీవి పొట్టి శ్రీరాములు జిల్లా వాసి కావడం, ఆయన పేరుతో జిల్లాకు నామకరణం చేయడం నెల్లూరు వాసులుగా మనకెంతో గర్వకారణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి శనివారం నివాళులర్పించిన అనంతరం మంత్రి మాట్లాడారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో దేశంలో ఎన్నో రాష్ట్రాలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు.

ఓటరు హెల్ప్‌లైన్ నంబర్ల ఏర్పాటు
నెల్లూరు(దర్గామిట్ట): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటరు హెల్ప్ లైన్ నంబర్‌ను ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఫిర్యాదులు, సాయం కోసం 1950తో పాటు 0861 – 2349402, 2349403, 2349404 నంబర్లను ఏర్పాటు చేశామని చెప్పారు.

పొదలకూరు సబ్ రిజిస్ట్రార్‌పై బదిలీ వేటు
నెల్లూరు సిటీ: పొదలకూరు సబ్ రిజిస్ట్రార్ శోభమ్మపై డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్స్ డీఐజీ కిరణ్‌కుమార్ బదిలీ వేటు వేశారు. నెల్లూరు ప్రధాన రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చిట్స్‌లో సహాయ రిజిస్ట్రార్‌గా బదిలీ చేశారు. 'రిజిస్ట్రేషన్‌లో మాయలు' అనే శీర్షికన సాక్షిలో కథనం శుక్రవారం ప్రచురితమైన నేపథ్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. పొదలకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవకతవకలపై విచారణ జరుగుతోందని, ఇందులో భాగంగా డిప్యుటేషన్‌పై చిట్స్‌కు ఆమెను బదిలీ చేశామని చెప్పారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం చర్యలు చేపడతామని తెలిపారు.

'స్పందన' రద్దు
నెల్లూరు(దర్గామిట్ట): ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించాల్సిన స్పందన కార్యక్రమాన్ని రద్దు చేశామని కలెక్టర్ హరినారాయణన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీలు సమర్పించేందుకు ఎవరూ రావొద్దని కోరారు.

మెరిట్ జాబితా విడుదల
నెల్లూరు(అర్బన్): దర్గామిట్టలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో క్లాస్ రూమ్ అటెండర్ ఉద్యోగానికి ఇటీవల దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఫైనల్ మెరిట్ జాబితాను విడుదల చేశామని ప్రిన్సిపల్ కోమలమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ జాబితాను spsnellore.ap.gov.in/notice/recruitment వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని చెప్పారు.

విపత్తులను ఎదుర్కోవడంపై మాక్‌డ్రిల్



ముత్తుకూరు: విపత్తులను ఎదుర్కోవడంపై అదానీ కృష్ణపట్నం పోర్టులో మాక్ డ్రిల్‌ను శనివారం నిర్వహించారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కోస్టుగార్డు, పోలీస్, కస్టమ్స్, ఫైర్ సెక్యూరిటీ, పోర్టు అధికారులకు శిక్షణ ఇచ్చారు. చివరి రోజున కెమికల్, బయలాజికల్, రేడియోలాజికల్, న్యూక్లియర్ ఎమర్జెన్సీ తదితరాలను ఎదుర్కొనే అంశాలపై మాక్‌డ్రిల్ జరిపారు. పోర్టు సీఓఓ రాజన్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విపత్తుల నిర్వహణ సంస్థ సీనియర్ కన్సల్టెంట్ రజనీష్ పిప్లానీ బృందం, న్యూఢిల్లీ నుంచి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సమరానికి దళపతులు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల ప్రకటన
- మైనార్టీ, బీసీ అభ్యర్థులకు చోటు
- పార్టీ క్యాడర్‌లో జోష్
- దీటైన అభ్యర్థులను బరిలోకి దింపిన అధిష్టానం
- నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డి

రానున్న ఎన్నికల్లో నెల్లూరు లోక్‌సభతో పాటు జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల జాబితాను శనివారం విడుదల చేశారు. ఎన్నికల్లో విజయం తమదేనంటూ జగనన్న సైన్యం సిద్ధమైంది. ఈ ఐదేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధితో పార్టీ దళపతులు పోటీకి సై అంటున్నారు. అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: సార్వత్రిక ఎన్నికలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో అభ్యర్థుల జాబితాను మంత్రి ధర్మాన ప్రసాద్‌రావు, ఎంపీ నందిగం సురేష్ ప్రకటించారు. నెల్లూరు సిటీ స్థానాన్ని సామాన్యుడైన మైనార్టీకి కేటాయించి ప్రతిపక్షానికి వైఎస్సార్‌సీపీ సవాల్ విసిరింది. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో ఆరింటిని రెడ్డి సామాజికవర్గానికి కేటాయించగా, మిగిలిన రెండింటిలో మైనార్టీ, బీసీ అభ్యర్థులను బరిలో దించుతోంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో బలంగా ఉన్న నెల్లూరు పార్లమెంట్‌తో పాటు ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో పార్టీ విజయం సాధించడం నల్లేరుపై నడకేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఐదుగురు సిట్టింగ్‌లకు అవకాశం

జిల్లాలో ఐదుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మరోసారి అవకాశం కల్పించారు. సర్వేపల్లి నుంచి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కావలి నుంచి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆత్మకూరు నుంచి మేకపాటి విక్రమ్‌రెడ్డి, కోవూరు నుంచి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డితో పాటు కనిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను కందుకూరు అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ప్రకటించింది.



నెల్లూరు లోక్‌సభ

అభ్యర్థి పేరు : వేణుంబాక విజయసాయిరెడ్డి
విద్యార్హత : బీకాం, ఎఫ్‌సీఏ (ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా)
వయస్సు : 66

లోక్‌సభ అభ్యర్థిగా విజయుడు
తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనున్న రాజ్యసభ సభ్యుడు వేణుంబాక విజయసాయిరెడ్డిని నెల్లూరు లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దింపారు. జిల్లాలో అనూహ్య పరిణామాల నేపథ్యంలో ఆయన బరిలో నిలవడంతో ప్రతిపక్షానికి ముచ్చెమటలు స్టార్టయ్యాయి. కేంద్రంలోని అన్ని మంత్రిత్వ శాఖలతో విస్తృత పరిచయాలున్న ఆయన్ను ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడంతో జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారిపోయాయి.



సర్వేపల్లి

అభ్యర్థి పేరు : కాకాణి గోవర్ధన్‌రెడ్డి
వయస్సు : 59
విద్యార్హత : బీటెక్, ఎంబీఏ, పీహెచ్‌డీ

సర్వేపల్లిలో గోవర్ధనధారి
సర్వేపల్లిలో వరుసగా రెండుసార్లు గెలుపొందిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నియోజకవర్గంలో బలమైన నేత. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లో నిరంతరం ఉంటూ అశేష అభిమానాన్ని చూరగొన్నారు. టీడీపీలో కీలకనేత అని చెప్పుకొనే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని రెండుసార్లు మట్టి కరిపించారు. కాకాణి దెబ్బకు ఈసారి ఆయనకు టికెట్ వచ్చే పరిస్థితి కానరావడంలేదు.



నెల్లూరు రూరల్

అభ్యర్థి పేరు : ఆదాల ప్రభాకర్‌రెడ్డి
వయస్సు : 76
విద్యార్హత : ఇంజినీరింగ్

ఆదాలది అపార రాజకీయ అనుభవం
నెల్లూరు రూరల్ నుంచి బరిలో ఉన్న ఆదాల ప్రభాకర్‌రెడ్డిది అపార రాజకీయ అనుభవం. 2014 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. నియోజకవర్గాల పునర్విభజనకు ముందు అల్లూరు, సర్వేపల్లి నుంచి వరుసగా రెండుసార్లు విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా భారీ మెజార్టీతో గెలుపొందారు.



కోవూరు

అభ్యర్థి పేరు : నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి
వయస్సు : 63
విద్యార్హత : బీఏ

ప్రసన్న.. అందరివాడు
కోవూరు నుంచి పోటీ చేయనున్న నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. కోవూరు ఎమ్మెల్యేగా ఉన్న ప్రసన్న 2011లో తన పదవికి రాజీనామా చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం అనంతరం 2012లో నిర్వహించిన ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందారు. 2019 ఎన్నికల్లో ప్రజాదరణతో అత్యధిక మెజార్టీతో విజయకేతనాన్ని ఎగురవేశారు.



కావలి

అభ్యర్థి పేరు : రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి
వయస్సు : 59
విద్యార్హత : బీటెక్

మాస్ లీడర్ రామిరెడ్డి
కావలిలో బరిలో ఉన్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాస్ లీడర్‌గా ఎదిగారు. 2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం నుంచి పోటీ చేసి ఓటమి పాలైన ఆయన 2014, 2019 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున వరుసగా విజయం సాధించారు. మరింత ప్రజాదరణతో ఈ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. నియోజకవర్గంలో ఏళ్లుగా నెలకొన్న ఎన్నో సమస్యలను పరిష్కరించి ప్రత్యేక గుర్తింపును పొందారు.



ఉదయగిరి

అభ్యర్థి పేరు : మేకపాటి రాజగోపాల్‌రెడ్డి
వయస్సు : 69
విద్యార్హత : బీఎస్సీ

తొలిసారి బరిలోకి రాజగోపాల్‌రెడ్డి
ఉదయగిరి నుంచి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తొలిసారి ఎన్నికల బరిలో దిగుతున్నారు. మునుపటి ఎన్నికల్లో తన సోదరులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి విజయం కోసం బాధ్యతలను తన భుజస్కంధాలపై మోశారు. తమ కుటుంబానికి అండగా ఉన్న ఉదయగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల నేతలతో పాటు ప్రజలతో ప్రత్యక్ష పరిచయాలున్నాయి.



ఆత్మకూరు

అభ్యర్థి పేరు : మేకపాటి విక్రమ్‌రెడ్డి
వయస్సు : 51
విద్యార్హత : బీటెక్ సివిల్, ఐఐటీ చెన్నై, ఎమ్మెస్

ప్రజలతో మమేకమైన విక్రమ్‌రెడ్డి
దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి హఠాన్మరణం అనంతరం నిర్వహించిన ఆత్మకూరు ఉప ఎన్నికల్లో పోటీ చేసిన విక్రమ్‌రెడ్డి భారీ మెజార్టీ సాధించారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలో తిరిగి ప్రజలతో మమేకమయ్యారు. కార్యకర్తల మొదలుకొని సామాన్య ప్రజలతో పరిచయాలున్న నేతగా ఎదిగారు. అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కించారు. అనతి కాలంలోనే బలమైన నేతగా ముద్ర వేసుకున్నారు.



కందుకూరు

అభ్యర్థి పేరు : బుర్రా మధుసూదన్ యాదవ్
వయస్సు : 53
విద్యార్హత : ఇంటర్

బలమైన నేత మధుసూదన్‌యాదవ్
కనిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను ఈసారి కందుకూరు నుంచి బరిలో దింపారు. పార్టీ ఆవిర్భావం నుంచే కీలకంగా ఉన్న ఈయన నియోజకవర్గ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. యాదవ సామాజికవర్గం బలంగా ఉన్న కందుకూరు నుంచి ఈ సారి పోటీ చేయనున్నారు. వ్యక్తిత్వపరంగా, రాజకీయంగా బలమైన నేతగా పేరు గడించారు.



నెల్లూరు సిటీ

అభ్యర్థి పేరు : ఖలీల్ అహ్మద్
వయస్సు : 49
విద్యార్హత : ఇంటర్మీడియట్

డిప్యూటీ మేయర్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా..
డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్‌ను నెల్లూరు సిటీ అభ్యర్థిగా ప్రకటించారు. మొదటిసారి ముస్లిం అభ్యర్థి ఇక్కడ బరిలోకి దిగనున్నారు. ఇక్కడ రెడ్డి సామాజికవర్గ అభ్యర్థులే ఎక్కువసార్లు విజయం సాధించారు. బీసీ నేత అనిల్‌కుమార్ 2014, 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున విజయం సాధించారు. మైనార్టీలకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో ఖలీల్‌కు టికెట్ ఇచ్చారు.




చంద్రశేఖర్‌రెడ్డిని సత్కరిస్తున్న విజయసాయిరెడ్డి

చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ
నెల్లూరు(దర్గామిట్ట): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతలను శనివారం స్వీకరించారు. మాగుంట లేఅవుట్లోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన్ను రాజ్యసభ సభ్యుడు, పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి శాలువాతో సత్కరించి బొకేను అందజేసి అభినందనలను తెలియజేశారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడారు. జిల్లాలోని పార్టీ నేతలు, కార్యకర్తలతో సమన్వయం చేసుకోగలిగిన మృదుస్వభావి చంద్రశేఖర్‌రెడ్డి అని, అంకితభావంతో బాధ్యతలను నిర్వర్తిస్తారని చెప్పారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడారు. తనపై నమ్మకంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించి, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ మరోసారి విజయఢంకా మోగించేలా కృషి చేస్తానని చెప్పారు. పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

విజయానికి అకుంఠిత దీక్షతో పనిచేయండి
- వైఎస్సార్‌సీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): రాష్ట్రంలో సంక్షేమ రాజ్యాన్ని నిరంతరం కొనసాగించేందుకు గానూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి అందరూ అకుంఠిత దీక్షతో పనిచేయాలని రాజ్యసభ సభ్యుడు, పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షులు, జేసీఎస్ మండల ఇన్‌చార్జీలు, జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ బూత్ కమిటీల ఇన్‌చార్జీలతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల స్థాయి నుంచి పోలింగ్ బూత్ స్థాయి వరకు ఎన్నికల కార్యక్షేత్రంలో ప్రధాన భూమిక పోషించే వారితో భేటీ కావడం సంతోషంగా ఉందని చెప్పారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వారీగా ప్రజలతో సత్సంబంధాలను కొనసాగించాలని కోరారు. జిల్లాలో పార్టీని వీడి టీడీపీలో కొందరు చేరారని, కన్నతల్లి లాంటి పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారికి ప్రజలు బుద్ధి చెప్తారన్నారు.



మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

విజయసాయిరెడ్డి రాకతో కొండంత అండ

నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా విజయసాయిరెడ్డి పేరును ప్రకటించడంతో తనతో పాటు పార్టీ క్యాడర్‌కు కొండంత అండ లభించిందని పార్టీ నెల్లూరు సిటీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ పేర్కొన్నారు. ఒక సామాన్యుడికి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశమిచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలను తెలియజేశారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా విజయసాయిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జేసీఎస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పుత్తా శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఎన్నికల ప్రవర్తన నియమావళి
- కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తక్షణమే అమల్లోకి వచ్చిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగం సమాయత్తమైందని చెప్పారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఏప్రిల్ 18న ప్రారంభంకానుందని తెలిపారు. అదే నెల 25 వరకు సెలవు దినాల మినహా అన్ని రోజుల్లో నామినేషన్లను స్వీకరించనున్నామని వెల్లడించారు. నెల్లూరు పార్లమెంట్‌కు సంబంధించిన రిటర్నింగ్ అధికారిగా తాను వ్యవహరించనున్నానని చెప్పారు. కందుకూరుకు సబ్ కలెక్టర్, కావలి, ఆత్మకూరుకు ఆర్డీఓలు, కోవూరుకు జేసీ, నెల్లూరు సిటీకి కమిషనర్, నెల్లూరు రూరల్‌కు ఆర్డీఓ, సర్వేపల్లికి స్పెషల్ కలెక్టర్ తెలుగుగంగ, ఉదయగిరికి ఆత్మకూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వెంకటగిరికి తిరుపతి సబ్ కలెక్టర్ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించనున్నారని చెప్పారు.



మాట్లాడుతున్న హరినారాయణన్

జిల్లాలో 2460 పోలింగ్ కేంద్రాలు

పార్లమెంట్ నియోజకవర్గానికి సెక్యూరిటీ డిపాజిట్‌గా రూ.25 వేలు, అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.పది వేలను చెల్లించాల్సి ఉంటుందని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మినహాయింపు ఉంటుందన్నారు. నామినేషన్ దాఖలు సమయంలో 100 మీటర్ల దూరం వరకే మూడు వాహనాలకు అనుమతి ఉంటుందని, ఆర్వో చాంబర్‌లో అభ్యర్థితో పాటు మరో నలుగురికే ప్రవేశం ఉంటుందని చెప్పారు. జిల్లాలో 2460 పోలింగ్ కేంద్రాలున్నాయని, నెల్లూరు రూరల్‌కు సంబంధించి 10 ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు అనుమతుల కోసం ఈసీకి ప్రతిపాదనలను పంపామని తెలిపారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 20,39,215 కాగా, పురుషులు 9,97,908, స్త్రీలు 10,41,096, ఇతరులు 211 మంది ఉన్నారని చెప్పారు. జిల్లాలో 53 ఎంసీసీ.. 78 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 81 ఎస్సెస్టీ.. 20 వీఎస్టీ బృందాలు ఆదివారం నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళిపై తమ విధులను ప్రారంభించనున్నారని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ నాయకుల ఫొటోలు, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రకటనలు, హోర్డింగ్‌లను ఈసీ నిబంధనల మేరకు తొలగించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. కలెక్టరేట్లోని డీఆర్డీఏ కార్యాలయ మిద్దెపై మీడియా సెంటర్‌ను సమాచార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని ప్రకటించారు. పెయిడ్ న్యూస్‌పై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఓటరు జాబితాలో తొలగింపులు ఇక ఉండవని, కొత్త ఓట్లను నామినేషన్ల ప్రక్రియ ముగిసేంత వరకు నమోదు చేయనున్నామని వివరించారు. డీఆర్వో లవన్న, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, డీపీఆర్వో మోహన్ రాజు, ఇంజినీర్ కిశోర్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పకడ్బందీగా 'పది' పరీక్షలు
- విద్యాశాఖ జేడీ మువ్వా రామలింగం

నెల్లూరు(పొగతోట): పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యాశాఖ జేడీ మువ్వా రామలింగం ఆదేశించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై నగరంలోని జెడ్పీ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18 నుంచి 30 వరకు పరీక్షలను నిర్వహించనున్నారని, నిబంధనలను తప్పక పాటించాలని కోరారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లను అనుమతించేదిలేదని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా 176 కేంద్రాల్లో నిర్వహించనున్న పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేట్, ఒకేషనల్ విద్యార్థులు 34,708 మంది హాజరుకానున్నారని వెల్లడించారు. పది ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశామని, కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నిర్ణీత సమయానికి ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని సూచించారు. కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపుల్లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గుర్తింపు పొందిన అధికారులు, సిబ్బంది మాత్రమే కేంద్రాల్లో ఉండాలని, ఇతర వ్యక్తులు ఉంటే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయాలన్నారు. డీఈఓ రామారావు, డిప్యూటీ డీఈఓ లక్ష్మీప్రసన్నకుమారి, ఎస్ఎస్ఏ కోఆర్డినేటర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామలింగం

జిల్లాలో విజయఢంకా మోగిస్తాం



ట్రంకురోడ్డులో ప్రచారం చేస్తున్న నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, నగర ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్

- వైఎస్సార్‌సీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): రాబోయే ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుని విజయ ఢంకా మోగిస్తామని వైఎస్సార్‌సీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి, ఎంపీ వేణుంబాక విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. నగర ఎమ్మెల్యే అభ్యర్థి ఎండీ ఖలీల్‌అహ్మద్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ఆయన నగర నియోజకవర్గంలోని 46వ డివిజన్ పరిధిలోని ట్రంకురోడ్డులోని లస్సీ సెంటర్ నుంచి శనివారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలకు అందిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ఎంత వరకు అందాయో తెలుసుకునేందుకు పాదయాత్రగా ప్రతిఒక్క ఓటరును కలుస్తున్నామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలిచి మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత ఐదేళ్లలో మరింత మెరుగ్గా సుపరిపాలన అందిస్తామన్నారు. ఈ ప్రభుత్వంలో కాపువీధి, ఆచారివీధి, పంతులవారి వీధి, బృందావనంలో రోడ్లు, అభివృద్ధి పనులు 90 శాతం పూర్తి చేశామన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేస్తామన్నారు. వివిధ అసోసియేషన్ల అభ్యర్థనల మేరకు కన్వెన్షన్ సెంటర్లు, ఆలయాలు, చర్చిలు, మసీదుల నిర్మాణానికి స్థలాలను కేటాయించినట్లు తెలిపారు. ప్రింటింగ్, మోటార్, మర్చంట్స్ అసోసియేషన్లకు భూములు కేటాయించినట్లు చెప్పారు. ఇప్పటికే తమిళనాడు కమ్యూనిటీ హాల్‌ను నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో వ్యాపారవేత్తలకు ఇబ్బందులు కలుగకుండా, సేల్స్‌ట్యాక్స్ దాడులు లేకుండా చేశామన్నారు. చంద్రబాబు హయాంలో వ్యాపారులను ఇబ్బందులకు గురిచేశారన్నారు. ఆయన తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు వైఎస్సార్‌సీపీకి ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు మాటలను ప్రజలు ఏ మాత్రం నమ్మే పరిస్థితి లేదన్నారు. చంద్రబాబు దురుద్దేశంతో చేసే దుష్ప్రచారాలను నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వేలూరు ఉమామహేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరజీవి త్యాగనిరతి వెలకట్టలేనిది



జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అమరజీవికి నివాళులర్పిస్తున్న విజయసాయిరెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): ఆంధ్ర రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం వెలకట్టలేనిదని వైఎస్సార్‌సీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. మాగుంటలేఅవుట్‌లోని జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో విజయసాయిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అమరజీవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నగర నియోజకవర్గ అభ్యర్థి ఖలీల్‌అహ్మద్, జిల్లా యువజన విభాగాధ్యక్షుడు ఎం శ్రీకాంత్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

డీసీపల్లిలో 377 పొగాకు బేళ్ల విక్రయం

మర్రిపాడు: డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో శనివారం 377 బేళ్లను విక్రయించినట్లు వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వేలానికి 380 బేళ్ల రాగా, 377 బేళ్లను విక్రయించామని చెప్పారు. కిలో పొగాకు గరిష్టంగా రూ.230, కనిష్టంగా రూ.227 ధర పలికిందని వివరించారు. వేలంలో 13 కంపెనీలకు చెందిన వ్యాపారప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

గుడ్లూరు: విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన మండలంలోని పోట్లూరులో శనివారం జరిగింది. స్థానికుల వివరాల మేరకు..గ్రామానికి చెందిన నాగేశ్వరరావు(62) వరి పంటకు నీరు పెట్టేందుకు వేకువజామున తన పొలానికి బయలుదేరారు. గ్రామానికి చెందిన వెంకటేశ్వరరాజు వరి పంటను అడవి పందుల నుంచి కాపాడుకునేందుకు తన పొలం చుట్టూ విద్యుత్ కంచెను ఏర్పాటు చేశారు. నాగేశ్వరరావు గట్టు దాటే క్రమంలో విద్యుత్ కంచె తగలడంతో షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందారు. నాగేశ్వరరావు మధ్యాహ్నం 12 గంటలైనా ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా మృతదేహమై కనిపించాడు. మృతదేహాన్ని బంధువులు ఇంటికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా

ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్: 'సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించి ఆర్థిక భరోసా కల్పించారు.అందుకే ఐదేళ్ల తన పాలనలో మీకు మంచి జరిగితేనే ఓటేయండని ప్రజలను ధైర్యంగా అడుగుతున్నారు' అని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఆరవీడు, ఆరవీడుజంగాలపల్లి, గొల్లపల్లి, బోయలచిరువెళ్ల గ్రామాల్లో విజయీభవ యాత్రను శనివారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఓటేసే ముందుకు 14 ఏళ్ల చంద్రబాబు పాలనను, ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పాలనను బేరీజు వేసుకుని ఓటేయాలని కోరారు. డీబీటీ విధానంలో సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలను ప్రసన్నం చేసుకుంటేనే సంక్షేమ పథకాలు అందేవని గుర్తుచేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా రెండేళ్ల వ్యవధిలో రూ.20 కోట్లతో వివిధ కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. మండలంలోని 8 గ్రామాల రైతులకు సోమశిల ఉత్తరకాలువ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించేందుకు అతివేగంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డితో పాటు తనను ఆశీర్వదించాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు చిట్టమూరు జితేంద్రనాగ్ రెడ్డి, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రసన్నలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ ఆదిశేషయ్య, వైద్యుడు ప్రణీత్, సర్పంచ్‌లు ప్రసాద్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సతీష్‌నాయుడు, సొసైటీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో ప్రపంచ స్థాయిలో విద్యాబోధన



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

అల్లూరు: నాడు-నేడు కింద ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్ది ప్రపంచ స్థాయి సామర్థ్య విద్యను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. నాడు-నేడు రెండో విడత కింద అల్లూరుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.1.80 కోట్లతో పాఠశాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దామన్నారు. రాష్ట్రంలో నవరత్న పథకాలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవశకానికి నాంది పలికారన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను నేరుగా ఇంటి వద్దకే చేరుస్తున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. టీడీపీ పాలనలో సంక్షేమ పథకాలు పొందాలంటే రాజకీయ నాయకుల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. నేడు ఒక్క రూపాయి అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమవుతుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు చెప్పని పథకాలను తెచ్చి అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత మన్నెమాల సుకుమార్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు నీలం సాయికుమార్, నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో 1859 కేసుల పరిష్కారం



కక్షిదారులకు చెక్కును అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని

నెల్లూరు(లీగల్): ఉమ్మడి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా శనివారం జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో 1859 కేసులు పరిష్కారమయ్యాయి. కక్షిదారులకు రూ. 9,88,41,687 అందజేశారు. జిల్లా కోర్టు ఆవరణంలోని న్యాయసేవా భవన్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సీ యామిని లోక్ అదాలత్‌ను ప్రారంభించి మాట్లాడారు. కక్షిదారులు రాజీపడి వస్తే లోక్ అదాలత్‌లో సత్వరమే న్యాయం అందిస్తామన్నారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించిన కేసులకు అప్పీలు ఉండదన్నారు. అనంతరం యాక్సిడెంట్ కేసులోని బాధితులకు నష్టపరిహారం చెక్కును అందజేశారు. కాగా నెల్లూరు కోర్టులో జరిగిన లోక్‌అదాలత్ ప్రత్యేకంగా ఎనిమిది బెంచ్‌లను ఏర్పాటు చేశారు. న్యాయమూర్తులు కపర్ది, లక్ష్మీనారాయణ, వాణి, భరద్వాజ, శారదారెడ్డి, భాస్కర్, సుయోధన్, లావణ్య ప్రిసైడింగ్ అధికారులుగా వ్యవహరించి 1267 కేసులను పరిష్కరించారు. అలాగే గూడూరు కోర్టులో 81, కోవూరులో 77, కావలిలో 89, వెంకటగిరిలో 118, కోట్లలో 36, నాయుడుపేటలో 19, సూళ్లూరుపేటలో 40, ఆత్మకూరులో 54, ఉదయగిరిలో 78 కేసులను పరిష్కరించారు. రాష్ట్రంలో అత్యధికంగా కేసుల పరిష్కారంలో నెల్లూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సివిల్ జడ్జి వాణి పర్యవేక్షణలో జరిగిన లోక్‌అదాలత్‌లో పోలీసు అధికారులు,న్యాయవాదులు పాల్గొన్నారు.

నెల్లూరు పౌల్ట్రీ ధరలు



బ్రాయిలర్ (లైవ్) :	128
లేయర్ (లైవ్) :	73
బ్రాయిలర్ చికెన్ :	230
బ్రాయిలర్ స్కిన్‌లెస్ :	254
లేయర్ చికెన్ :	125

నిమ్మధరలు (కిలో)



పెద్దవి : రూ.85
సన్నవి : రూ.75
పండ్లు : రూ.30

అర్హులందరికీ ఆరోగ్య పథకాలు అందాలి



మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ పెంచలయ్య

నెల్లూరు(అర్బన్): అర్హులందరికీ ప్రభుత్వ ఆరోగ్య సంక్షేమ పథకాలు అందాలని, ఆ దిశగా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌ఓ పెంచలయ్య అన్నారు. సంతపేటలోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష-2, మాతృవందన యోజన, ఆరోగ్యశ్రీ, తదితర పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు వంద శాతం అందించేందుకు వైద్యులు కృషి చేయాలన్నారు. ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమంలో రెఫరల్ సంఖ్యను పెంచాలన్నారు. కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలు అందజేయాలన్నారు. హైరిస్క్ గర్భిణులకు సరైన మందులు అందించాలన్నారు. ఆరోగ్యశ్రీ కింద గర్భిణులకు అల్ట్రా సౌండ్ స్కాన్, టిఫా స్కాన్ వంటి పరీక్షలు చేయించాలన్నారు. అడిషనల్ డీఎంహెచ్‌ఓ ఖాదర్‌వలి, ఎన్‌పీసీ నోడల్ అధికారి డాక్టర్ దయాకర్, డాక్టర్లు రజిత, ప్రియంవద, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ రమేష్, డీపీఎంఓ సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో అగ్నిమాపక అధికారి హల్‌చల్



పోలీసులతో వాగ్వాదం చేస్తున్న శ్రీనివాసరెడ్డి

పట్నంబజారు: మద్యం మత్తులో కారు నడుపుతూ ఆటోను ఢీకొట్టిన అగ్నిమాపక శాఖ అధికారిపై కేసు నమోదైంది. గుంటూరు వెస్ట్ ట్రాఫిక్ పోలీసుల వివరాల మేరకు.. నెల్లూరు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారిగా పనిచేస్తున్న వాకా శ్రీనివాసరెడ్డి శనివారం సాయంత్రం స్తంభాలగురువైపు నుంచి కారులో వస్తున్నారు. ఈ క్రమంలో యేలే ఆంజనేయులు అనే వ్యక్తి ఆటోను వెనుకగా వేగంగా ఢీకొట్టారు. ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని స్టేషన్‌కు రావాలని కోరగా వారిని సదరు అధికారి ఇష్టానుసారంగా దుర్భాషలాడారు. స్టేషన్‌కు వచ్చిన తర్వాత శ్వాస పరీక్ష నిర్వహించే సమయంలో సిబ్బందితో దురుసుగా ప్రవర్తించారు. బ్రీత్ ఎనలైజర్ పరీక్ష మీరే చేయించుకోండి అంటూ ఇష్టానుసారంగా వ్యవహరించారు. కారు దిగకుండా ట్రాఫిక్ పోలీసులను ఇబ్బందులకు గురిచేసినట్లు తెలుస్తోంది. మద్యం సేవించినట్లు పరీక్షలో గుర్తించామని, కేసు నమోదు చేసి కారును సీజ్ చేసినట్లు వెస్ట్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

EDUCATION

■ **SINGLE SITTING :** 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com, M.Sc, M.B.A, B.B.A, BCA, B.Tech, D.Ed, B.Ed, Agriculture, Pharmacy, Nursing (For Dropouts, Backlogs). From Recongnised University. Exams in March / April. Cont : 73383 76874 [R-402]

DIRECT FINAL YEAR

■ **Last Chance:** 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629 [T-4975]

DISTANCE EDUCATION

■ పారామెడికల్ అల్, సిద్ధ, నేచరోపతి, యోగా పంచకర్మ యునాని ELe.Homeo ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, ఫైర్ & సేఫ్టీ, హోటల్ మేనేజ్‌మెంట్, గోల్డ్ ఎప్రైజర్, ఫిషరీ. www.bssve.in అన్ని కోర్సులకు. ఫోన్: 99639 76632 [V- 2408]

COACHING

■ **APRJC, Polytechnic, IIT & NEET** Foundation Classes Starts Soon. Govt. స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఫీజు నందు ప్రత్యేక రాయితీ కలదు. సంప్ర:9849978802. [NA-6303]

REAL ESTATE

■ ప్రాపర్టీస్ అమ్మదలచిన లేదా కొనదలచిన వారు క్రింది నెంబర్లకు సంప్రదించగలరు. 90140 03006, 80966 95449. [NA-2868]

FLAT FOR SALE

■ 3 BHK or 4 BHK Duplex villas for sale, New Project, North and West facing available. Plot area 25 Ankanams, construction 2500sft., Gomati Nagar, Nellore-AP, Price 2.0 cr ✆ 9989926090 [C-718441]

■ **Sai Balaji Apartments Flat No.301** 2BHK 1080 Sqft, Santhi Nagar. Prime Location Near SP Office, Nellore. Flat for Sale. Contact : 95506 77657. [NA-11015]

■ నెల్లూరు టెక్కెమిట్ట అంజనా అపార్ట్‌మెంట్‌లోని నెం.10 గల డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అమ్మబడును. కావలసిన వారు సంప్రదించండి. 94402 83569. [N-755454]

■ నెల్లూరు RTC బస్టాండ్‌కు దగ్గర అరవింద నగర్‌లో అపార్ట్‌మెంటు ఫస్ట్ ఫ్లోర్‌లో నందలి గల 1050 చ.అ కలిగిన ఫ్లాట్ మరియు కార్ పార్కింగ్‌తో అమ్మబడును. 95812 98112. [NA-4033]

■ నెల్లూరు వేదాయపాళెం శ్రీ గౌరంగ అపార్ట్‌మెంట్‌లో 1250, 1400 sft, 2 BHK ఫ్లాట్లు అన్ని వసతులతో కూడి గృహప్రవేశానికి సిద్ధంగా అమ్మకానికి కలవు. ఫోన్: 98491 91235 [V-2436]

■ నెల్లూరు వేదాయపాళెం రైల్వే స్టేషన్ రోడ్‌లో 2బెడ్‌రూమ్ కబోర్డ్, సీలింగ్, కార్ పార్కింగ్ వసతులు కల అపార్ట్‌మెంట్ అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 79898 22048. [NA-2621]

■ నెల్లూరు, ధనలక్ష్మీపురం, బొల్లినేని నర్సింగ్ కాలేజీ దగ్గర మెయిన్ రోడ్డులోని నూతన అపార్ట్‌మెంట్‌లో 2 & 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రెడీ టు ఆక్యుపై. 94901 43169 [G-473]

HOUSE FOR SALE

■ పడుగుపాడు GNT రోడ్డు దగ్గర రైల్వేస్టేషన్ ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK గ్రూప్‌హౌసెస్ లిఫ్ట్, కారు పార్కింగ్‌తో 35లక్షలు మాత్రమే.సంప్ర: 90146 35376, 94405 29702. [NA-23242]

■ నెల్లూరు బోసుబొమ్మ ABM స్కూల్ కాంపౌండ్‌లో క్లియర్ టైటిల్ 1). 25అం॥ స్థలంలో 17అం॥ కట్టిన ఇల్లు అమ్మకం 2). 15అం॥ ఖాళీ స్థలం అమ్మకం. సంప్రదించండి: 96183 35995. [NA-2623]

■ నెల్లూరు 4వ మైలు మెయిన్ రోడ్ దగ్గర 16 3/4 అం॥ స్థలంలో 14 1/2 అం॥ 2 BHK (తూర్పు ఫేస్), ధనలక్ష్మీపురం నిర్మల లేఔట్‌లో 15అం॥ స్థలంలో 22అం॥(2ఫ్లోర్స్,వెస్ట్‌ఫేస్)ఇల్లుఅమ్మకం. బ్యాంక్ లోన్ సౌకర్యం. 96661 84316, 92999 96633. [NA-2627]

FOR SALE

■ **Newly Constructed Apartment Iskon city, Near Mgunta layout Nellore Sale. Ready to Occupy. Loan facility. Owner. 8142961601** [WB-53003]

■ నెల్లూరు, రంగనాయకుల పేట నందు మూడు ఫ్లోర్స్ ఇల్లు అమ్మకమునకు కలదు. సెల్: 9010771444 [WB-53359]

■ షాపు అమ్మబడును. నెల్లూరు సిటీ. ఆర్.ఆర్.వీధి. ఏ.సి.సెంటర్. ట్రంకురోడ్‌లో 11.3×32 = 361 (5అంకణాలు) షోరూం విత్ ఇంటీరియల్. సంప్ర: 99666 06133, 93999 59937. [NA-10488]

■ నెల్లూరు వేదాయపాలెం, చంద్రమౌళి నగర్ 90 అంకణములు కట్టబడి కలిగిన 1 BHK 6 పోర్షన్లు, 2 BHK 2 పోర్షన్లు, ఒక రూము కలిగిన 3 అంతస్తుల బిల్డింగ్ మరియు 33 అంకణముల స్థలం అమ్మకమునకు కలదు.ఫోన్:99126 24814. [V- 2437]

LAND FOR SALE

■ రామాయపట్నం పోర్టుకు దగ్గరలో "బింగినిపల్లి" శివారులో, సముద్ర-నదీ శాఖకు అనుకొని ఉన్న 5 ఎకరముల పొలము అమ్మకం. 9866350527 [C-718430]

■ ధనలక్ష్మీపురం కాకుపల్లి సెంటర్ నుండి 2 km దూరంలో 25 సెంట్లు భూమి అమ్మబడును. (With Farm House) వివరాలకు సంప్రదించండి : 70362 31356. [NA-23229]

■ గూడూరు To అరిమేనపాడు మెయిన్ రోడ్డు 80 ఎకరాలలో 10సం॥ల మామిడి తోట మరియు సపోటా తోట ఎకరా 20లక్షలకు అమ్మబడును. సంప్రదించండి: 93908 45455, 63037 24464. [NA-23227]

ప్రకటన గోరంత స్పందన కొండంత

PLOT FOR SALE

■ త్రివేణి రియల్ ఎస్టేట్, చెముడుగుంట, నెల్లూరు నందు Plot No. 278 మరియు 279. స్థలములు అమ్మకంనకుకలదు.వివరములకుసంప్రదించండి: రాఘవేంద్రరావు, అడ్వకేట్, సెల్: 9440275175. [NA-4035]

■ **NUDA ICON 30L, TJ 40L, GH 45L, GRR** 45L, ఆదిత్య 18L, రాజారెడ్డి 17L, ప్రశాంతి 17L, వేదగిరి 8L, లోను సౌకర్యంతో అమ్మబడును. సంప్రదించండి: ARA- 94901 42636. [NA-23181]

■ చిల్డ్రన్స్‌పార్క్ రోడ్డు దగ్గర 15 అం॥ ప్లాటు అమ్మబడును. AP జెనో దగ్గర ప్లాట్లు అమ్మకం/ లీజు. 5లక్షల నుండి 5కోట్లు. ప్లాట్లు, ఇళ్లు, అపార్ట్‌మెంట్, పొలము,అమ్మ/కొనబడును. 63021 57919. [N-1249474]

■ స్టోన్‌హౌస్‌పేట లక్ష్మీపురం నందు దక్షిణం ఫేసింగ్ కలిగిన 27 అం॥ల స్థలం అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 83093 04379. [NA-23235]

■ నెల్లూరుకి దగ్గరలో, ఆమంచర్ల మెయిన్‌రోడ్‌లో నుడా అప్రూవల్‌గా ప్లాట్స్ కలవు. అం॥ 50 వేలు బ్యాంకు లోన్ సౌకర్యం, స్పాట్ రిజిస్ట్రేషన్ పూర్తి డెవలప్‌మెంట్,వాయిదాపద్ధతికలవు.9908836056. [NA-23232]

■ నెల్లూరు మునిసిపాలిటీ, పడారుపల్లి ఏరియా జయనగర్ కాలనీ, A బ్లాకులోని ప్లాటు నెం.484, 508, 674 లు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి : 81066 67372. [NA-6294]

■ ద్వారకామాయి రియల్ ఎస్టేట్‌లో ప్లాట్ నెంబరు-94 (33 1/2 అంకణములు) అమ్మకమునకు కలదు.నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర నెల్లూరు. Cont: 99495 28346. [NA-506]

■ నెల్లూరు To జొన్నవాడ రోడ్డు పొట్టేపాళెంకు దగ్గరలో గోడౌన్/ఇన్వెస్ట్‌మెంట్‌కు అనువైన 100 అం॥లు స్థలం అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 83093 04379. [NA-23230]

■ నేషనల్ హైవే, గురువింద పూడి, పోర్ట్ లైన్, కాఫీ డే ప్రక్కన, సత్యంజీ హైవే సిటీ అం॥ 21వేలు, 16 1/2 అం॥ 3లక్షల46వేలు, లిమిటెడ్ ప్లాట్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర: 99088 36056. [NA-23222]

■ నెల్లూరు మినీబైపాస్ సప్తగిరి లేఔట్‌లో 33 1/3 అం॥, మెయిన్ బైపాస్ పద్మావతి గ్రీన్‌సిటీ వద్ద 36అం॥, 48అం॥. ధనలక్ష్మీపురం మెయిన్‌రోడ్ దగ్గర 33 1/3 అం॥, గొలగమూడి రోడ్ కావేరి నగర్‌లో 33 1/3అం॥ ప్లాట్స్ అమ్మకం. 96661 84316, 92999 96633. [NA-2627]

■ ఏ.సి.నగర్‌లో, ప్లాట్ నం. 169, 170. తూర్పు ఫేసింగ్ గల, గ్రౌండ్ ఫ్లోర్ మరియు సెకండ్ ఫ్లోర్ కట్టుబడి ఉన్న ప్లాట్లు, 40 అడుగుల వెడల్పు సిమెంట్ రోడ్డుకి ఆనుకొని, ఒక్కొక్క ప్లాట్ 33 1/3 అంకణములతో, అపార్ట్‌మెంట్ కట్టుబడికి అనుకూలంగా. **Contact: 9985942786** [WB-53697]

TO-LET

■ **3BHK Available For Rent in Ramji** Nagar, 10th Cross, Sai Manidweepam Apartment First Floor, Nellore Town. Contact: 90006 92272, 98482 51945. [NA-11018]

■ ఆత్మకూరు బస్టాండుకు దగ్గరలో 3600Sft గోడౌన్, ఆఫీసులకు, వ్యాపారాలకు (ఎక్కువ పార్కింగ్ కలిగిన బిజీ సెంటర్) విడివిడిగా గాని మొత్తంగా గాని అద్దెకు.ట్రాన్స్‌పోర్ట్‌కి ప్రాధాన్యత.87667 63714. [NA-23223]

■ నెల్లూరు టౌన్‌లో అద్దె ఇల్లు చూసిపెట్టే మీడియేటర్స్ వెంటనే కావలెను. వివరములకు సంప్రదించండి: 94405 03533. [NA-23245]

■ బాడుగకు ఇవ్వబడును. నర్తకి సెంటర్ బ్రస్ సర్కిల్ ప్రక్కన G+3 ఫ్లోర్ 900Sq బ్యాంకులకు, ఫైనాన్స్ కంపెనీలకు, ఇతర వ్యాపారాలకు సంస్థలకు ఇవ్వబడును. 83745 74572, 99494 03895. [NA-7401]

■ బారకాసు SBI ప్రక్కవీధి, చాకలివీధిలో బ్యాంకులకు, షాపులకు, ఏజన్సీ వ్యాపారాలకు అనుకూలమైన 1500Sft గల గ్రౌండ్ ఫ్లోర్ బాడుగకు కలదు.సంప్రదించండి: 9440777168. [NA-509]

■ బృందావనం గణేష్ మెస్ ఎదురుగా సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్ ఫోర్త్ ఫ్లోర్‌లో సింగిల్ బెడ్‌రూమ్ హౌస్ వైశ్యులకి, బ్రాహ్మణులకి మాత్రమే. బాడుక్కి ఇవ్వబడును. 9963014114 [G-8281]

SERVICES

■ **బుజ్జీస్ బ్యూటీపార్లర్, Opp. సండేమార్కెట్** పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5322]

BUSINESS OFFER

■ స్త్రీ/పు॥ రూ. లక్ష అప్పైన పెట్టుబడితో మీ ఆఫీసు/ఇంటి వద్ద కాంట్రాక్ట్ పద్ధతిలో కుటీర పరిశ్రమ ప్రారంభించి, ఫ్యూర్ & హెల్తీ వంట నూనెలు & మల్టీ న్యూట్రీషియన్ టీ/గ్రీన్ టీ/కాఫీ బాదం డ్రింక్ తయారు/ప్రమోట్ చేస్తూ, ప్రతినెల ఫిక్సిడ్ & అన్‌లిమిటెడ్ సంపాదన పొందండి. ఫోన్: 7013544075 / 7013208996. [HA-801496]

TAILORING

■ మీకు టైలరింగ్ వచ్చా! మీ ఇంటి వద్దే ! మిషన్ కల్గి వుంటే నెలకు 12-23 వేల వరకు సంపాదన. మా ఫ్యాక్టరీలో నైటీలు, నైట్ డ్రస్సులు కుట్టవలెను. హోల్‌సేల్‌గా అమ్ముకోవచ్చును. 94406 40514. [NA- 23238]

TOURS & TRAVELS

■ అయోధ్య, కాశీ, నైమిశారణ్యం రైలుయాత్ర. 5.8.24 తేది. 6రోజులు. 10999/-. రామేశ్వరం. నవగ్రహ ఆలయాలు 8.4.24 తేది. 6రోజులు. 9999/-. కె.వాసు. నెల్లూరు. 94913 40504. [NA-23209]

WANTED

■ **Urgently Required Female** Telecallers For Bank Purpose in Nellore. Contact : 73960 97045. [NA-11023]

■ **In Nellore Location Share Market (Stock** Market) & Mutual Funds Trainer (Faculty), Telecallers (Female) Required. For Experienced Person Preference will be given. 9110553735. [NA-6308]

■ **Wanted Exp. Lady Telecallers for ENGG-** College Admissions. Qlf: B.Tech or Any Degree. Job Location : Nellore. Good Salary + Incentives. 80195 39539, 82470 34125. [NA-23251]

■ **Wanted Tally Accountant 3No's** Above. Eligibility : Computer Knowledge. Exp: 3 to 5 Years. Sri Durga Foods, Nellore. Contact: 98859 51299. [NA-5325]

■ **Wanted Teacher to Teach Science** 4th to 8th Class. Cont : Vidya Vikas E.M High school, Neelagiri Sangam, Dargamitta, Nellore-3. Cell : 94929 34271. [N-1249473]

■ Wanted Diploma Civil Engineers, ITI Electricians, Plumbers, AC Technician, Marketing Executives. Male/Female. Job location Nellore. Contact: 99899 26090 [C-718440]

■ **Wanted Paediatrician, ENT Surgeon,** Hospital Administrator, Marketing Manager For Sri Ram Multi Speciality Hospital - Ongole. Whatsapp C.V ✆ 98495 95190 [O-192111]

■ **WALK IN INTERVIEW - Medical Representative** H.Q. ANANTAPURAM, NELLORE & VIJAYWADA. Qualification: Any Graduation or D. Pharmacy. 8919730457. [H-799916]

■ **Wardens & Electrician Required** For Boys Hostels Chennai. Intermediate Pass or Any Degree. Free Food & Accommodation. Sal: 12k - 15k. Electrician (15k- 17k). Ph: 9440551454 [HA-13618]

■ ప్రముఖ విద్యాసంస్థ కంపెనీలో పని చేయడానికి వర్క్ ఫ్రమ్ హోమ్ జాబ్స్ కలవు (డేటా ఎంట్రీ). Qlf : కంప్యూటర్ అవగాహన ఉండాలి. అడ్రస్: నిప్పో సెంటర్, నెల్లూరు. 90008 10078. [NA-548]

■ నెల్లూరులోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. మంచి జీతం, మంచి కమీషన్ ఇవ్వబడును. సెల్: 96767 67701, 95919 93199. [NA-11004]

■ ఆంధ్ర కుట్టుమిషన్స్ కంపెనీ Trunk Road, Nellore. Opp. R.S.Brothers Job : Females. Age: 30Y Below. Salary: 10,000/-. Contact: 99494 03526. [N-1249443]

■ నెల్లూరు పరిసర ప్రాంతాలలో ప్రముఖ కంపెనీలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వివరములకు సంప్రదించండి: 99484 25418. [N-1238133]

■ నెల్లూరు హరినాథపురంలో ఇంటిలో ఉదయాన్నే వంట చేయుటకు బ్రాహ్మణ ఆడ మనిషి కావలెను. ఈ నెంబర్‌కి సాయంత్రం 6గం॥ల తరువాత ఫోన్ చేయండి. 94924 15346. [N-1249475]

■ ప్రముఖ యూనివర్సిటీలో వర్క్ చేయుటకు టెలికాలర్స్ కావలెను. జీతం: 10K-15K. Work From Office. వివరములకు సంప్రదించండి: 96664 47763. [N-1189998]

■ మా కంప్యూటర్ షాపులో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను.వివరములకు సంప్రదించండి: 8332848484. [NA-23248]

■ సేల్స్‌మెన్స్ & సేల్స్‌ఉమెన్స్ కావలెను. జీతం: 15000/- + 25000/-. వివరములకు సంప్రదించండి: 94402 58944. [NA-23247]

■ ప్రముఖ కంపెని ప్రొడక్ట్స్ మార్కెటింగ్ చేస్తూ, హెల్త్ క్యాంప్స్ నిర్వహించుటకు ఉత్సాహవంతులైన యువతీ,యువకులు కావలెను. జీతం: 15000+5000(T.A) సంప్ర: 97052 73193. [NA-23217]

■ నెల్లూరు టౌన్‌లో ప్రముఖ రియల్ ఎస్టేట్ సైట్‌లో టెలికాలింగ్ చేయుటకు లేడీ/జంట్స్ టెలికాలర్స్ కావలెను. వివరములకు సంప్రదించండి: 86393 30705, 99480 58617. [NA-23244]

■ శ్రీ దుర్గా పికెల్స్ ఫ్యాక్టరీలో ప్యాకింగ్ మిషన్ వద్ద ప్యాకింగ్ చేయుటకు (మహిళలు) & హెల్పర్స్ (మగవారు) కావలెను. 6వమైలు, డేవిస్‌పేట, మైపాడురోడ్డు, నెల్లూరు. 91005 74129, 76759 74297. [NA-5328]

■ **Lotus Hospital** నందు పని చేయుటకు అనుభవం గల ANM, GNM & B.Sc నర్సింగ్ స్టాఫ్ Exp. గల మరియు BAMS, Doct కావలెను. వివరములకు సంప్రదించండి: 91212 82909. [NA-11026]

■ సెక్యూరిటీ గార్డ్స్ Field Offficers కావలెను. 12గం॥ల డ్యూటీ 45సం॥ల లోపు వయస్సు ఉండాలి. మగవారు మాత్రమే. వివరములకు సంప్రదించండి: 7288004466, 7288004477. [NA-11670]

■ మెడికల్ షాపులో పని చేయుటకు సీనియర్ & జూనియర్ స్టాఫ్, కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్, క్యాషియర్, డెలివరి బాయ్ కావలెను.96185 39314, 88866 60646. [NA-522]

■ నెల్లూరులో షేర్ మార్కెట్ (స్టాక్ మార్కెట్) మ్యూచువల్ ఫండ్స్ ట్రైనర్, టెలికాలర్స్ (F) ఫుల్ / పార్ట్ టైం కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. సెల్: 91105 53735. [NA-6307]

■ శ్రీ మ్యారేజ్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అడ్రస్: కొండాయపాళెం గేట్ ఎదురువీధి, నెల్లూరు. సంప్రదించండి: 94405 67277, 88855 67277, 89850 48177. [NA-6306]

■ **డిజిటల్ Marketing** / గ్రాఫిక్ డిజైనింగ్ నందు ట్రైనింగ్ఇచ్చి జాబ్ ఇవ్వబడును.(Female Only). Qlf: Any Degree (E.M) పొగతోట, నెల్లూరు. సంప్రదించండి.91602 00300, 90140 03006. [NA-2865]

■ మా బట్టల షాపులో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయ జీతం ఇవ్వబడును. సంప్రదించండి: శ్రీలక్ష్మి టెక్స్‌టైల్స్, ముత్తరాజువారి వీధి, నెల్లూరు. సెల్: 92464 26425. [NA-504]

■ టైలర్స్ & కటింగ్ మాస్టర్ : సాయి గార్మెంట్స్ లో పని చేయుటకు టైలర్స్ & కటింగ్ మాస్టర్ కావలెను. సుబేదారుపేట, నెల్లూరు. వివరములకు సంప్రదించండి: 63018 50097. [NA- 503]

■ **PVC** పైప్స్ మార్కెటింగ్ చేయుటకు **B.Com,** MBA విద్యార్హతతో అనుభవం వున్న సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. పార్థా PVC పైప్స్, ఫేస్-2, ఆటోనగర్, నెల్లూరు. సంప్ర: 98490 48087. [NA-518]

■ **JC**మొబైల్ షోరూం, **VRC** సెంటర్, నెల్లూరు నందు పని చేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. జీతం:12,000/-+ ఇన్సెంటివ్స్. వివరములకు సంప్రదించండి.9704178633, 8297863969. [NA-6302]

■ **Bajaj Finse Auth Agency** నందు పని చేయుటకు DRA Certificate గల Recovery Executives కావలెను. Salary: 16000 + ఇన్సెంటివ్ + అలవెన్సు.సంప్ర: 8985696117, 63034 03389. [NA-6304]

■ నెల్లూరు,VRCసెంటర్ దగ్గర గల అక్షర ఎడ్యుకేషనల్ సర్వీస్ నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Exp:0-3 Yrs, Qlf: Degree, MBA, B.Tech. Sal : 12,000 to 15,000. Ph: 92465 60000. [NA-6305]

■ ప్రముఖ సెక్యూరిటీ కంపెనీకి నెల్లూరు, నాయుడుపేట, కలిచేడులకు S/G, సూపర్‌వైజర్స్, ASOలు అర్జెంట్‌గా కావలెను. భోజనం, జీతం 12వేలు నుండి 15వేలు. 70137 77643, 91103 39912. [NA-23231]

■ **Secur Security Services** నెల్లూరు, ధర్మవరం & నారాయణరెడ్డిపేట ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ ASO లు, గార్డ్స్ కావలెను. సంప్రదించండి: 99595 98279. [NA-23225]

■ గూడ్స్ ఆటో, TATA ACE కి అనుభవం, లైసెన్స్, బ్యాడ్జ్ కలిగిన డ్రైవర్లు కావలెను. (Qlf: 10th / Inter) శ్రీ దుర్గా ఫుడ్స్, నెల్లూరు. వివరములకు సంప్రదించండి: 95437 58005. [NA-5324]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోం స్త్రీ/పు కావలెను. జీతం : 15-25 వేలు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. సంప్ర. 95027 12418, 90806 12463. [M-1233892]

■ ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగావకాశాలు చూపించబడును. Ph: 9063782378/ 7997997365 [HA-1046]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్ + భోజనం, HYD. ఫోన్: +91 7995984445 [HA-96889]

■ ఒమేగా హోమ్‌కేర్ హైదరాబాద్ నందు వృద్ధులు, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం జీ: 20k ఫోన్: 8977639682 / 8977639683 [H-799855]

■ అంజన్న హోంకేర్‌లో పెద్దవారికి సేవ చేయుటకు Exp. స్త్రీ/ పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 18,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hydలో. ఫోన్: 9966568882, 9963489661 [HA-1304]

■ **R.S Chakravarthi Educational Consultancy** Office నెల్లూరు నందు పనిచేయుటకు అకాడమిక్ కౌన్సిలర్స్-10No, Lady Telecallers -30No. కావలెను. Qlf : Any Degree, Sal: 15K to 20K+ఇన్సెంటివ్స్. Fixed Salary. 96400 60006. [NA-23237]

■ నెల్లూరు సిటీలో ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు 40సం॥లోపు అనుభవం కలిగిన అకౌంటెంట్స్ (జంట్స్) 5మంది కావలెను. 30K Salary. (9.00am to 8.00pm). వివరములకు సంప్రదించండి:94921 93133. [NA-23236]

■ లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Qlf: ఏదైనా డిగ్రీ, మంచి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి. సంప్ర: డా॥ అండాల్స్ లక్ష్మీ ఫెర్టిలిటీ సెంటర్, S2సినిమా హాల్స్ దగ్గర, పొగతోట, నెల్లూరు. 99088 54316, 0861-2328914. [NA-2628]

■ **కంప్యూటర్ ఆపరేటర్** (Female & Unmarried) కావలెను. ఇంగ్లీష్, మ్యాక్స్‌లో ప్రావీణ్యత వుండవలెను. ప్రారంభంలో 1 నెల ట్రైనింగ్. నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ దగ్గరలోని మా ఆఫీస్ నందు జరుగును. శాలరీ : 10,000/-. సంప్ర: 99636 30236. [NA-521]

■ కందుకూరులోని ప్రముఖ వైద్యశాలలో పనిచేయుటకు **ANM, GNM** నర్సింగ్ అర్హతతో అనుభవంగల స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఆసక్తిగలవారు సం॥ ✆ 90324 46303 [O-759047]

■ ఫైనాన్స్ కంపెనీలో నెల్లూరు, రాజుపాలెం, ఇందుకూరుపేట, కావలి, కోవూరు, సూళ్లూరుపేట, గూడూరులలో పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ / సిసింగ్ & నెల్లూరు టౌన్ లో లేడీ టెలి కాలర్స్ కావలెను. 9392915947 / 9392915944 [HA-1379]

■ **IRP Infra Tech (P) Ltd.,** నందు **A.P.** లోని అన్ని జిల్లాల్లో పనిచేయుటకు Electrical & Civil Engineers కావలెను. Exp : 0 to 10 Yrs. Telecom రంగంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. Salary : 20,000/- to 60,000/- Month. Contact : ✆ 82973 13300, 82973 13377 [OA-441]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.